W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక





ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

7-7-2025

## ఇందిర డెయిరీ యూనిట్ ఏర్పాటుకు పక్కా కార్యాచరణ అమలు



04

మధిర నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు గా చేపట్టిన ఇందిరా మహిళా డెయిరీకి సంబంధించి కార్యాచరణను వేగవంతం చేయాలని, అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.



04

## అక్రమాలను సక్రమాలుగా చేసుకునేందుకు పాట్లు

**పువ్వాడ ఉదయ్ నగర్ భూ భాగోతం**

**సీఈఓ విచారణకు ముందడుగు ఎప్పుడు**

**మహా పత్రిక కథనాలపై గ్రామాల్లో విస్తృత చర్చ**

పట్టాల్లేని పేదలకు ప్రభుత్వం కేటాయించిన భూములు పువ్వాడ ఉదయనగర్‌లో ఇప్పుడొక రాజకీయ-అధికార మాఫియాకు లాభం తీసుకొచ్చే హక్కుల్లేని సంపదగా మారాయి. అసైన్డ్ భూములను వారికి అర్హతలేని వ్యక్తుల పేర్లకు మార్చి, కొన్ని చోట్ల గిఫ్ట్ డీడ్‌లు, మరికొన్ని చోట్ల నకిలీ ఇంటి బిల్లులతో బినామీల పేరిట స్వాధీనం చేసుకోవడం వంటివి సామాన్యంగా మారాయి.



07

## అందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

ఇందిరమ్మ ఇండ్లు ఈ విడతలో రాలేదని ఏ ఆడబిడ్డ నిరుత్సాహ పడొద్దని, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు దారులకు హామీనిచ్చారు. ఆదివారం కొత్తగూడెం క్లబ్లో లక్ష్మీదేవిపల్లి, సుజాత నగర్, పాల్వంచ, చుంచుపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మరియు ఎస్ ఆర్ టి , మాయాబజార్ నిర్వాసితులకు ఇండ్ల స్థలాల పట్టాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అందచేసారు.



# పేదల భూములపై బినామీ దండయాత్ర!

06

**నకిలీ ఇంటి బిల్లులు... అసైన్డ్ భూములకు అంతిమ సంస్కారం!**

**కూసుమంచి రిజిస్ట్రార్ గిఫ్ట్ డీడ్ల ముఠా -కోర్టులో కేసు**

## రెవెన్యూ-ప్రజాప్రతినిధుల కుమ్మక్కుతో భూముల లూటీ

**మహా కథనానికి కలెక్టర్ స్పందన - బదిలీలతో మొదలైన విచారణ**

ఖమ్మం, మహా

“ అసైన్డ్ భూములు అంటే పేదల ఆశ, గిరిజనుల గౌరవం, సామాజిక న్యాయా నికి ప్రతీక. కానీ, ఇవే భూ ములు నేడు అధికారిక మాఫియాల గుంపులకు కూటాలుగా మారుతు న్నాయి. ఖమ్మం నగరానికి కోత వేట దూరంలో ఉన్న పువ్వాడ ఉదయ నగర్‌లో వెలుగు చూస్తున్న భూ కుంభ కోణం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అసైన్డ్ భూముల దుర్వినియోగానికి నిదర్శనం.

**మహా కథనానికి కలెక్టర్ స్పందన**

ఈ వ్యవహారంపై మహా దినపత్రిక రెండు రోజుల క్రితం ప్రచురించిన కథనానికి జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిసెట్టి స్పందించారు. వెంటనే గ్రామ కార్యదర్శుల బదిలీకి ఆదేశాలు జారీ చేశారు. పువ్వాడ ఉద యనగర్ గ్రామ కార్యదర్శి రాంబాబు ను చింతగుత్తికి, అక్కడి మహేష్‌ను పువ్వాడకు బదిలీ చేశారు. ఇది ఒక్క అడుగు మాత్రమే. అసలైన దోషులపై చర్యలు ఎప్పుడు? భూములు ఎవరి పేర్లకు తిరిగి బదిలీ అవుతాయి? పేదలకు న్యాయం ఎప్పుడు జరుగుతుంది? అన్నదానిపై సమాజం మొత్తం ఎదురు చూస్తోంది.



02
FOLLOW: @ANNTELUGU
7-7-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

## డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

- పారదర్శకంగా రాజకీయాలకతీతంగా అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు
- మధిర ట్యాంక్ బండ్ సరస్సు వద్దచేపట్టిన పర్యాటక సౌకర్యాల కల్పన పనులకు శంకుస్థాపన
- ట్యాంక్ బండ్ వద్ద పర్యాటక సౌకర్యాల కల్పన పనులకు శంకుస్థాపన, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం., పాల్గొన్న జిల్లా కలెక్టర్





**మధిర, మహా:** పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని, ప్రతి పేదవాడి సొంతింటి కలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదివారం మధిర మండల కేంద్రంలో పర్యటించి మధిర ట్యాంక్ బండ్ వద్ద సుమారు 6 కోట్ల 45 లక్షలతో చేపట్టిన పర్యాటక సౌకర్యాల కల్పన పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పి.వి.ఆర్. ఫంక్షన్ హాల్ లో మధిర, ఎర్రుపాలెం,బోనకల్ మండలాలకు చెందిన ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కల సాకారం కావాలంటే ఇందిరమ్మ ప్రభుత్వం రావాలని నమ్మి మనకు అవకాశం అందించారని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఒక్కో పేదవాడి ఇంటి కోసం ప్రభుత్వం 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం తొలి విడతలో 22 వేల 500 కోట్లు ఖర్చు చేస్తూ చేసి నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని, పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని అన్నారు. గతంలో చేసిన పాదయాత్రలో ప్రజల బాధను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారమే లక్ష్యంగా ప్రస్తుత ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో సొంత ఇంట్లో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. పేదల సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్ల పథకం నెరవేరుస్తుందని అన్నారు. 93 లక్షల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వృద్ధులు, దివ్యాంగులకు ఫించన్, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం, నిరుపేదల పిల్లలు నాణ్యమైన విద్య చదువుకునేందుకు యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణం, గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీల పెంపు, 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, రాజీవ్ యువ వికాసం క్రింద 8 వేల కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల పరిమితితో ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తున్నామని అన్నారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరి గురించి ఆలోచిస్తూ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతులు పండించిన సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని, రైతుకు పెట్టుబడి సహాయం క్రింద ఎకరానికి 12 వేల రూపాయల రైతు భరోసా అమలు చేస్తున్నామని మొదటి విడత తొమ్మిది రోజులలో 9 వేల కోట్లు చెల్లించామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం విధ్వంసం చేసిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ఒక్కో కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. మధిర ప్రాంత ప్రజలకు గౌరవాన్ని తీసుకుని వచ్చే విధంగా పనిచేస్తున్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని అన్నారు. సొంతింటి నిర్మాణం చేసుకోవడం చాలా పవిత్రమైన కార్యక్రమమని, ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయల సహాయాన్ని సద్వినియోగం చేస్తూ మంచి ఇండ్లు నిర్మించుకోవాలని అన్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్, స్టీల్, ఇటుకలు వంటి సామాగ్రి ధరలు పెరగకుండా మండల స్థాయిలో అధికారులు నియంత్రించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను నాణ్యమైన సామాగ్రి వాడుతూ చేపట్టాలని, 10 కాలాల పాటు మనం నిర్మించిన ఇండ్లు మనకుఉపయోగపడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేస్తే గృహ ప్రవేశానికి కూడా తాను హాజరవుతానని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, టూరిజం ఎస్.ఈ. సరిత, జిల్లా టూరిజం అధికారి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారంలో పలు కార్యక్రమాలకు హాజరైన: మట్టా



**సత్తుపల్లి,జూలై 6:మహా:** మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో పలు కార్యక్రమాలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ హాజరయ్యారు. మట్టా అభిమాని మొండ్రు శ్రీదేవి మనవరాలు చి"హదియా పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం పానెం వెంకటేశ్వరరావు కాలికి శస్త్ర చికిత్స చేయించారని తెలుసుకొని ఆయనను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, నరుకుళ్ళ అప్పారావు, మాజీ సర్పంచ్ రేణుక ఈశ్వర్, నరుకుళ్ళ రవి, లక్ష్మారెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## స్వర్గీయ డాక్టర్" బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు



**సత్తుపల్లి, జూలై 6: మహా:** సత్తుపల్లి పట్టణ పరిధిలోని భారత దేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి సందర్భంగా మహనీయుడి విగ్రహానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్ష, అంటరానితనం అధికంగా ఉన్న రోజుల్లో పట్టు పట్టి విద్యనభ్యసించి ఉప ప్రధాని పదవిని అలంకరించిన ఘనుడు బాబు జగజ్జీవన్ రావు అని అన్నారు. పేద, బడుగు,బలహీన వర్గాలకు ఆయన చేసిన కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ సుజలా రాణి, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, ఇమ్మినేని ప్రసాద్ రావు, ఉడతనేని అప్పారావు, సత్తుపల్లి మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మహిళ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పార్టీల రిజర్వేషన్ కాదు.. బీసీల చట్టబద్ధత రిజర్వేషన్ కావాలి..



**ఖమ్మం సిటీ, మహా:** పూలే అంబేద్కర్ అజ్ఞావేదిక ఆధ్వర్యంలో ఎన్ ఎస్ పి గెస్ట్ హౌస్ నందు లింగన్న బోయిన లక్ష్మణ్ అధ్యక్ష తన బీసీ నాయకుల ముఖ్యుల సమావేశం నిర్వహించడం జరిగినది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జస్టిస్ చంద్రకుమార్ ( హైకోర్టు రిటైర్డ్ జడ్జి ) హాజరై 42% రిజర్వేషన్ అమలు తర్వాతనే స్థానిక సంస్థల్లో ఎన్నికల్లోకి వెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఏమాత్రం బీసీలకు రిజర్వేషన్ ఇచ్చే చిత్తశుద్ధి లేదని తెలుస్తుంది.. తక్షణమే అసెంబ్లీలో జీవో పాస్ చేయాలని ఈ 42% రిజర్వేషన్ విద్యా ఉపాధిలో కూడా అమలు చేయాలని.. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అగ్రకులాల్లో పేదల శాతాన్ని లెక్కించి అంతా మేరకే అమలు చేయాలని అన్నారు. బహుజన న్యాయకత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వెనకబడిన తరగతులు ఐక్యమై బహుజన రాజ్యం సాధించుకుంటేనే బహుజనల విముక్తి ఉందని అన్నారు. మరో వక్త మాజీ మార్కెట్ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ మాట్లాడుతూ ఖమ్మం ప్రాంతంలోని ఒకే ఒక సామాజిక వర్గం అన్ని రంగాల్లోకి విస్తరించిందని అందువల్లనే కింది కులాలకు ఆత్మగౌరవం లేకుండా బతకాల్సిన పరిస్థితి వచ్చిందని కనుక బహుజనులకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం అని అన్నారు బీసీటీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీను , బహుజన పొలిటికల్ రాష్టనాయకులు పోడకంటి రాంబాబు , బీసీ నాయకులు పెరుగు వెంకటరమణ , రమేష్ , పిట్టల రమణ , బాబురావు పాల్గొన్నారు

# వాసవి దేవాలయ నూతన అధ్యక్షుడిగా పల్లపోతు ప్రసాద్ రావు ఎంపిక



**మధిర, మహా:** మధిర పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ సర్వసభ్య సమావేశంలో పల్లపోతు ప్రసాద్ రావును నూతన దేవాలయ అధ్యక్షుడిగా ఎంపిక చేశారు. ఆయన పదవీకాలం 2026 జనవరి నుండి ప్రారంభమవుతుంది. ఈ సమావేశంలో ప్రస్తుత అధ్యక్షులు కపిలవాయి జగన్మోహన రావు మరికొన్ని నెలలు బాధ్యతలు కొనసాగించేందుకు అంగీకరించారు. కార్యక్రమంలో వనమా సూరి, ఇరుకుళ్ళ లక్ష్మీ నరసింహారావు, వనమా కిరణ్ కుమార్, చారుగుండ్ల నరసింహమూర్తి, కోన దామోదర రావు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు బైలా ప్రక్రియను పాటిస్తూ కొత్త కమిటీ ఏర్పాటుపై సూచనలు చేశారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం, వర్తక సంఘం, వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ సమక్షంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

# వారి ఆలోచనలకు అనుగుణంగా...



**ఖమ్మం,మహా:** సమాజంలో అత్యంత వెనుకబడిన చెంచులు దశాబ్దాల పాటు సొంత ఇండ్లకు నోచుకోలేదని వారి సొంతింటి కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం సాకారం చేస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలోని ఉట్నూరు, భద్రాచలం, మున్ననూర్, ఏటూరు నాగారం నాలుగు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ( ఐటిడిఏ)ల పరిధిలోని 21 నియోజకవర్గాలలో సచ్యురేషన్ పద్దతిలో 13,266 చెంచు కుటుంబాలను ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో శాశ్వత గృహాలను నిర్మించాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పలు సందర్భాలలో సూచించడం జరిగిందని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు కూడా అనేక సందర్భాలలో గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి, ముఖ్యంగా వారి నివాస గృహాల నిర్మాణంపై అనేక సూచనలు చేశారని గవర్నర్ గారు, ముఖ్యమంత్రి సూచనలు సలహాల మేరకు గిరిజన ప్రాంతాల్లో చెంచులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు.

# తండాల్లో సీత్లా సందడి

**పశు సంపద వృద్ధికి మొక్కులు చెల్లింపు | ఆచారాన్ని కొనసాగిస్తున్న గిరిజనులు**



**కారేపల్లి, మహా:** బంజరా గిరిజనుల సంప్రదాయ పండుగ సీత్లా(దాటోడి)ని మంగళవారం కారేపల్లి మండలంలో వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహిస్తారు పశు సంపద అభివృద్ధి, పంటలను చీడ పీడల నుండి కాపాడలంటూ వర్షకాలం ప్రారంభ సీజన్‌లో బంజార గిరిజనులు ఈ దాటోడి(సీత్లా) వేడుకను నిర్వహించటం అనవాయితీ. ఆషాఢమాసం ప్రారంభం కానున్న తరుణంలో ప్రకృతి ఆరాధిస్తూ మంగళవారం రోజున బంజారతండాలు దాటోడీ వేడుకలతో సందడిగా మారతాయి. ఈ వేడుక ముఖ్య ఉద్దేశం వర్షాలు సంవృద్ధిగా కురవాలని, పశు సంపదకు ఎలాంటి జబ్బులు రాకుండా వృద్ధి కావాలని, పంటలు పుష్కలంగా పండాలని దేవతలను కోరటం. వర్షాకాల సీజన్ ప్రారంభంలో పశువులకు వివిధ రకాల జబ్బులకు గురవుతాయి. వాటి నుండి కాపాడమని గ్రామ పొలిమెర్లలో భవానీలు మేరామ, తోళ్జా, మాత్రాల్, కంకాళి, హీంగ్లా, ద్వాళాంగర్, సీత్లా ను నెలకొల్పి అక్కడ వేడుకను జరుపుతారు. ఊరి పొలిమెర్లలో ఏడు రాళ్లు వాటికి ఎదురుగా మరో రాయి (పోతురాజు)ను తండాకు చెందిన పెద్ద లు ప్రతిష్టిస్తారు. గ్రామంలోని బంజార మహిళలు (ఇంటి ఆడపడుచులు) 7 రకాల వంటలను తయారు చేసి వాటిని బోనాలుగా నెత్తిపై పెట్టుకోని ఊరి పొలిమెరలో వేడుక వద్దకు చేరుకుంటారు. అక్కడ మహిళలు గిరిజన సంప్రదాయ ఆట, పాటలతో ఉత్సహంగా గడుపుతారు. దేవతల విగ్రహాల వద్ద కోళ్లు, మేకలు, గొర్రెలను బలిచ్చి వాటి రక్తంను మహిళలు తీసుకవచ్చిన బోనాల్లో కలుపుతారు.

## పొలి చల్లుతూ పాటలు పాడుతూ...

దేవతలకతు బలిచ్చిన జంతువుల ప్రేగులను భవాని విగ్రహం నుండి దాని ఎదురుగా ఉన్న పోతురాజు విగ్రహం వరకు పేర్చి దాని పై నుండి ఆవులు, ఎడ్లు, ఇతర పశు సంపదను దాటిస్తారు, దీనినే దాటోడి అంటారు. ఈ సందర్బంగా రక్తం కల్పిన బోనాన్ని పశువులపై చల్లుతూ దేవతలను కీర్తిస్తూ పాటలు పాడతారు. మంగళవారం వివిధ గ్రామాలలో దాటోడీని నిర్వహించారు. మేకల తండా, దుబ్బ తండ,భీక్యాతండా, గ్రామాలలో దాటోడి వేడుకను తండా వాసులు ఘనంగా నిర్వహించారు.

# బలహీనపడ్డ అమెరికా ఆధిపత్యం

**ఆధిపత్యం కోసమే సుంకాల యుద్ధం.. మతోన్మాద మత్తు ఎక్కిస్తున్న బిజెపి.. కాంగ్రెస్ ప్రభుత్వం పై సన్న గిల్లుతున్న ఆశలు**

**కారేపల్లి, మహా:** ప్రపంచంలో అమెరికా ఆధిపత్యం బలహీన పడుతుందని దానిని పునరుద్ధరణ కోసమే ట్రంప్ సుంకాల యుద్ధం సాగిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. కారేపల్లి మండలం గాంధీనగరంలో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణ తరగతులలో బొంతు రాంబాబు పాల్గొని మాట్లాడుతూ అమెరికా తన స్వప్రయోజనాల కోసం ప్రపంచ దేశాలను బెదిరిస్తూ వాణిజ్య ఒప్పందాలు చూసుకోవాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. అమెరికా తయారీ వస్తువుల దిగుమతులపై సుంకాలు తగ్గించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులకు దిగుతున్నారని తెలిపారు. అధికారం కోసం బిజెపి అడ్డ దారులు తొక్కుతుందని విమర్శించారు. ప్రజలను మత మత్తులో ఉంచి పాలన చేస్తుందని విమర్శించారు. మేకిన్ ఇండియా, మేడిన్ ఇండియా అంటూ నిరుద్యోగులను మోసగించిదన్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు జరిగితే దేశానికి ఉరితాడు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యవసాయ రంగంపై కార్పొరేట్ సంస్థల కనబడుతుందని కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం సహకరిస్తుంది అని అన్నారు. కార్పొరేట్ సంస్థల అనుకూలంగా తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలపై రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో 13 నెలలు పోరాటం చేశారని తెలిపారు రైతు పోరాటానికి తలొగ్గిన మోడీ ఆ చట్టాలను రద్దు చేస్తామని మాట ఇచ్చి, వాటిని దొడ్డి దారిన అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై అన్ని వర్గాలు ఎన్నో ఆశలు పెట్టుకున్నాయని ప్రస్తుతం అవలంబిస్తున్న విధానాలతో ప్రజల ఆశలు సన్నగిల్లుతున్నాయని అన్నారు. రైతు రుణమాఫీ మధ్యలో నిలిపివేశారని, రబీ రైతు భరోసా 4 ఎకరాలకే పరిమితం చేశారని తెలిపారు. అధికారం వచ్చిన వెంటనే రైతు భరోసా పై రైతుల సహాయ తీసుకొని వాటిని కూడా అమలు చేయని పరిస్థితి ఉందన్నారు. వ్యవసాయ కూలీలకు కూలి భరోసా ఊసే ఎత్తడం లేదన్నారు. పథకాలు పెట్టడం కాదని, వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పథకాల అమలు చేయని కారణంగానే అధికారంకు దూరమైందనే విషయం గుర్తెరగాలని హితవు పిలికారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని వాటి అమలుకు సీపీఎం పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఈ తరగతులకు ప్రిన్సిపాల్ గా మండల కార్యదర్శి కె నరేంద్ర వ్యవహరించగా, కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, మండల నాయకులు వజ్జా రామారావు, కొండబోయిన ఉమావతి, తలారి దేవ ప్రకాష్, పండగ కొండయ్య, బానోత్సు బన్సీలాల్, కేసగాని ఉపేందర్, గుర్రం వెంకటేశ్వర్లు, కరపటి సీతారాములు, ముండ్ల ఏకాంబరం, భూక్య లక్ష్మణ్, ఇస్మాయిల్, అజ్మీర శోభన్, కేసగాని రామ్మూర్తి, యనమగండ్ల రవి, కల్తీ రామచంద్రయ్య, షేక్ సిలార్ సాబ్, ఈసం వెంకటేశ్వర్లు, ధరావత్ వినోద్ , బాదావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# అందరికీ ఇందిరమ్మ ఇండ్లు

## గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 6 (మహా):** ఇందిరమ్మ ఇండ్లు ఈ విడతలో రాలేదని ఏ ఆడబిడ్డ నిరుత్సాహ పడొద్దని, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు దారులకు హామీనిచ్చారు. ఆదివారం కొత్తగూడెం క్లబ్లో లక్ష్మీదేవిపల్లి, సుజాత నగర్, పాల్వంచ, చుంచుపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మరియు ఎస్ ఆర్ టి , మాయాబజార్ నిర్వాసితులకు ఇండ్ల స్థలాల పట్టాలను తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సమక్షంలో అందచేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, తొలిఏకాదశి రోజున ఆడబిడ్డలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు ఇవ్వడం శుభపరిణామంగా భావిస్తున్నానని, రాబోయే విడతల్లో మిగిలిన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఖచ్చితంగా మంజూరు చేస్తామని హామీనిచ్చారు. గత ప్రభుత్వం మాదిరిగా ఊహాజనికమైన మాటలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పదని పొంగులేటి వ్యాఖ్యానించారు. ప్రజల దీవెనలతో ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర పూర్తి చేసుకుందని, మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 4.50లక్షల ఇల్లు ఇస్తున్నామని పొంగులేటి తెలిపారు. ఇప్పటికే మంజూరు చేసిన రెండున్నర లక్షల ఇండ్ల నిర్మాణం వడివడిగా జరుగుతుందని పొంగులేటి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో గుడి లేని గ్రామం ఉంటుందేమో కానీ ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం ఉండదని మంత్రి జోస్యం చెప్పారు. ప్రతీ సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వారి వారి అకౌంట్లలో డబ్బులు జమ అవుతాయని, ఎవరికి ఒక రూపాయి ఏ రూపంలోనూ ఆడబిడ్డలు ఇవ్వాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు కేటాయించిన మొత్తం రూ. ఐదు లక్షలు వారి వారి ఖాతాల్లోని జమ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ప్రజలకు హామీ ఇచ్చిన మేరకు మహిళలకు ఉచిత బస్సు, రూ. 500 కే వంట గ్యాస్, రేషన్ షాపుల ద్వారా ఉచితంగా సన్న బియ్యం, రేషన్ కార్డుల పంపిణీ, రూ. 10లక్షలకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పెంపు, అన్న మాట విధంగా రైతును రాజును చేయాలనే లక్ష్యంతో పది నెలల్లో రూ. 21వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామంటూ మంత్రి తెలిపారు. నాలుగు రోజుల క్రితం రైతు భరోసా పేరుతో టింగ్ టింగ్ అంటూ తొమ్మిది వేల కోట్ల రూపాయలు అర్హులైన ప్రతీ రైతు సోదరుడి ఖాతాలో వేయడం జరిగిందని పొంగులేటి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల, రైతుల సౌకర్యాలను ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి తాకట్టు పెట్టిందని, ఆనాటి ప్రభుత్వం వారి సౌలభ్యం, వారి ప్రయోజనాల కోసం పథకాలు ప్రవేశ పెట్టుకుందని, కానీ ఇందిరమ్మ ప్రభుత్వం మాత్రం ప్రజా శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వస్తుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి , కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, డి ఆర్ డి ఓ విద్యాచందన, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరిగిరి శ్రీరంగనాథ క్షేత్రంలో తొలి ఏకాదశి





**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం నగరంలో రంగనాయకులగుట్టపై కొలువై ఉన్న కరిగిరి శ్రీరంగనాథ క్షేత్రంలో తొలిఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు . తొలుత శ్రీ భూనీళాగోదాసమేత లక్ష్మీరంగనాథ స్వామి వారికి ప్రత్యేక అభిషేకమును ఆలయ అర్చకులు , బూరుగడ్డ వెంకటకృష్ణమాచార్యులు , వెంకట రంగనాథ్ , ఆచార్య సందీప్ లు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు . తొలి ఏకాదశిని శయన ఏకాదశి అని కూడా అంటారు . మన ఖమ్మం జిల్లాలో శయనమూర్తిగా వెలసిన ఏకైక క్షేత్రం కరిగిరి శ్రీరంగనాథ క్షేత్రం కావడంతో భక్తులు స్వామివారి దర్శనానికి పోటెత్తారు . అనంతరం సుదర్శనహోమం , మహా పూర్ణాహుతి కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగినది . శ్రీరంగనాథ భక్త బృందం సభ్యులు మహిళా భక్తులు 11 సార్లు విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చేశారు . ఈ కార్యక్రమంలో జూలకంటి సతీష్ కుమార్ , స్థానిక కార్పొరేటర్ రుద్రగాని శ్రీదేవి ఉపేందర్ , జంగం రమేష్ దంపతులు , గన్నవరపు శ్రీనివాసరావు , కందిబండ నరసింహారావు , ఈడే శ్రీనివాస్ , వంగవీటి అశోక్ , గరిణే రవికుమార్ , బొల్లం యాకయ్య , స్థానిక భక్తులు , పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## వీరభద్రాచారికి వైద్య పండిత బిరుదు ప్రధానం



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వైద్యులు రామడుగు వీరభద్రాచారి కి "వైద్య పండిత" బిరుదు లభించిం ది.తెలంగాణా పారంపర్య వైద్య మహా సంఘం ప్రథమ వార్షికోత్సవం, నిరంతర పారంపర్య ఆయుర్వేద వైద్య విజ్ఞాన సదస్సు జూలై 4,5,6 తేదీలలోయాదగిరి గుట్టలోని అఖిల భారత పద్మ శాలి అన్న సత్రంలో సంఘం అధ్యక్షులు దొంత యాత్రి మహర్షి అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వైద్యులు, జాతీయ పారంపర్య వైద్య మహా సంఘం కార్యవర్గ సభ్యులు తెలంగాణా పారంపర్య వైద్య మహా సంఘం గౌరవ సలహాదారు వైద్య రామడుగు వీరభద్రాచారిగత 45 సంవత్సరాలనుండి పారంపర్య ఆయుర్వేద వైద్యునిగా అనుభవం సంపాదించుకుని వివిధ రకాల దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న రోగులకు వైద్య సేవలందిస్తున్నందుకు గాను గౌరవ పురస్కారం "వైద్య పండిత" బిరుదును పారంపర్య వైద్యమహా సంఘం తెలంగాణా అధ్యక్షులు దొంత యాత్రి మహా రుషి, ఆంధ్రప్రదేశ్ పారంపర్య వైద్య మహా సంఘం,గౌరవాధ్యక్షులు చంద్రశేఖర రాజు ,ప్రముఖ పారంపర్య వైద్యులు జాతీయ పారంపర్య వైద్య మహా సంఘం ఉపాధ్యక్షులు ఎండి.జమాల్ ఖాన్ చేతుల మీదుగా ఆదివారం అందుకున్నారు.

# ఇందిర డెయిరీ యూనిట్ ఏర్పాటుకు పక్కా కార్యాచరణ అమలు

**ఖమ్మం, మహా:** మధిర నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు గా చేపట్టిన ఇందిరా మహిళా డెయిరీకి సంబంధించి కార్యాచరణను వేగవంతం చేయాలని, అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిర క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి, డిఆర్డీవో, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ, సంక్షేమ శాఖ అధికారులతో ఇందిరా డెయిరీ ఏర్పాటు పై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. ఇందిరా మహిళా డెయిరీకి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పురోగతి పనుల వివరాలను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ.. ఇందిరా డెయిరీ పథకంలో నిర్దేశించిన లక్ష్యం మేరకు పశువుల యూనిట్ గ్రౌండింగ్ కు కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ప్రతి లబ్ధిదారునికి రెండు గేదెలు అందజేయాలని, రెండు గెదెలతో పాటు నాలుగు పాడి పశువులకు సరిపడ షెడ్ నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ఇందిరా డెయిరీ సభ్యులకు అసలు గేదెలు లేనివారికి ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రానున్న 20రోజుల లోపు నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తి స్థాయిలో ఇందిరా డెయిరీ పథకం ప్రారంభం కావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. 15రోజుల లోపు పూర్తి స్థాయిలో లబ్దిదారులను ఎంపిక ప్రక్రియను చేయాలని అన్నారు. పనులు వేగవంతం చేస్తూ గేదెల కొనుగోలుకు పెద్ద సంఖ్యలో అధికారుల బృందాలు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ను ఆదేశించారు. పాడి పశువుల కొనుగోలు బృందంలో తప్పనిసరిగా ఒక విజిలెన్స్ అధికారి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గేదేలు కొనుగొలు కమిటీ



పాదర్శకంగా పనిచేయాలని, ఏలాంటి అవకతవకలు జరిగిన ఉపేక్షించేది లేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న గేదెలు, కొత్తగా రాబోతున్న గేదెలు వాటికి అవసరమైన పచ్చి గడ్డి, ఎండు గడ్డి వివరాలను ఆరా తీసారు. పెద్ద సంఖ్యలో గడ్డి అవసరం ఉన్న నేపథ్యంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా గడ్డి సరఫరాకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని తెలిపారు. యువతకు ఉపాధి తో పాటు పెద్ద సంఖ్యలో వస్తున్న గేదెలకు గడ్డిని సకాలంలో అందించేందుకు కార్యచరణ అమలు చేసుకోవాలని సూచించారు. పథకం పకడ్బందీగా చేపట్టి యుద్ధప్రాతిపదికన పనులు వేగవంతం చేస్తూ ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష లో డిఆర్డీవో సన్యాసయ్య, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పురేందర్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, మధిర వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు విజయచంద్ర, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
7-7-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# జూలై 9న సమ్మెతో కార్మికుల సత్తా చాటాలి




**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 6 (మహా):** కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధమైన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని, ఇరవై తొమ్మిది కార్మిక చట్టాల అమలుకు సమరశీల పోరాటాలు తప్పవని,దానిలో భాగంగానే జులై 9 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె కి కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని , ఈ పిలుపులో భాగంగా కార్మికులు, కర్షకులు అన్ని వర్గాల ప్రజలు సమ్మెకు సిద్ధం అవ్వాలి అని అన్నారు. ఈ పిలుపుని జిల్లా లో అత్యంత జయప్రదంగా నిర్వహించాలని ఎం సాయిబాబు, బి వెంకట్ అన్నారు. నేడు ఆదివారం అధ్యయనంలో భాగంగా జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం స్టడీ సర్కిల్ లో వారు మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలోనే కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కరానికి,కార్మిక భద్రథ కి,సంక్షేమానికి అనేక పోరాటాలు చేసి కార్మిక చట్టాలను సాధించుకున్నారని అన్నారు.కార్మిక చట్టాలని కరోనా కాలంలో మోడీ ప్రభుత్వం ముజువాణి ఓటుతో పార్లమెంట్ లో మార్పులు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని అన్నారు.కార్మిక చట్టాల పరిరక్షణ కొరకు జులై 9 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ని జిల్లా అన్ని రంగాల్లో అత్యంత జయప్రదంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ స్టడీ సర్కిల్ లో సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు , సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల నాయకులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ అన్నవరపు సత్యనారాయణ రేపాకుల శ్రీనివాస్, కే బ్రహ్మాచారి లిక్కి బాలరాజు, కొండపల్లి శ్రీధర్, పద్మ ,భూక్య రమేష్ తులసీరామ్ , యాసా నరేష్ ,కే సత్య ,సంతకూరి లక్ష్మి, నందిపాటి రమేష్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో జూలై 9న జాతీయ సమ్మెను జయప్రదం చేద్దాం



**ఖమ్మం సిటీ, మహా:** భారత కార్మిక వర్గ ఐక్య పోరాటాల ప్రవంతిలో ఆర్టీసీ కార్మికులం అందరం భాగస్వామ్యులం అవుతామని,జూలై 9వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ఆర్టీసీలో జయప్రదం చేద్దామని,కార్మిక హక్కులను,ఆర్టీసీలను పరిరక్షించుకుందామని ఆర్టీసీ ఖమ్మం రీజియన్ జాయింట్ యాక్షన్ కమిటీ (జాక్) నాయకులు బత్తినేని హనుమంతరావు,పిల్లి రమేష్,పిట్టల సుధాకర్ లు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం ఖమ్మంలోని సిహెచ్.వి.రామయ్య స్మారక భవనం (ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యాలయం)లో గుండు మాధవ రావు,బూదాటి శ్రీనివాసరెడ్డి ల అధ్యక్షతన ఏర్పాటైన ఆర్టీసీ ఖమ్మం రీజియన్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్టియుసి అనుబంధం) రాష్ట్ర ప్రచార కార్యదర్శి బత్తినేని హనుమంతరావు,ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం రీజినల్ కార్యదర్శి పిల్లి రమేష్,ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్ లు మాట్లాడారు. భారతదేశంలో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు,సౌకర్యాలను కేంద్ర ప్రభుత్వం చట్టాల మార్పు పేరుతో నాలుగు లేబర్ కోడ్ లుగా రూపొందించి భారత కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు పారిశ్రామికవేత్తలకు కట్టుబానిసలుగా చేసే విధానాలను రూపొందిస్తోందని ఆరోపించారు.దేశంలో ఆర్టీసీలను రవాణా రంగాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. తెలంగాణ ఆర్టీసీలో ఎలక్ట్రికల్ బస్సులను ప్రవేశపెట్టి సంస్థను క్రమంగా ప్రైవేటు ఆపరేటర్లకు అప్ప చెప్పాలని చూస్తున్నారని ఆరోపించారు.ఆర్టీసీలో కార్మికులపై పెంచిన పనిభారాలను తగ్గించాలని,కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని,ప్రజా రవాణారంగం ఆర్టీసీ ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికవర్గం మొత్తం జాతీయ సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆర్టీసీ ఎస్ డబ్ల్యూఎఫ్,ఎంప్లాయిస్ యూనియన్,స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ల నాయకులు పగిళ్లపల్లి నరసింహారావు, బేతంపూడి బుచ్చిబాబు,దేశబోయిన జగన్నాథం,గుగ్గిళ్ళ రోశయ్య,బుగ్గవీట్టి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశాలు లేవు.. పదవి విరమణలే

**ఖమ్మం,మహా:** ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన మోడీ పాలనలో రిటైర్మెంట్స్ తప్ప రిక్రూట్మెంట్స్ లేదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు ఆరోపించారు. ప్రభుత్వ రంగంలో ఉద్యోగ అవకాశాల కల్పన కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించకపోగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు దారాదత్తం చేయడంతో కోట్లాది మంది ఉద్యోగాలు కోల్పోయారని ఆయన తెలిపారు. సిపిఐ ఖమ్మం నగర ఐదవ మహాసభ ఆదివారం సెయింట్ మేరీస్ హైస్కూల్లో జరిగింది. సభకు ముందు నగరంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి మహాసభ ప్రాంగణం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచికగా సిపిఐ సీనియర్ నాయకులు, ఖమ్మం మాజీ శాసన సభ్యులు పువ్వాడ నాగేశ్వరరావు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహాసభలో బాగం హేమంతరావు మాట్లాడుతూ బిజెపి పాలనలో ప్రభుత్వ రంగం నిర్వీర్యమైందని దేశ సంపదను ప్రైవేటుకు దారాదత్తం చేయడంలో మోడీ రికార్డు సృష్టించారని ఎద్దేవా చేశారు. అలీన విధానానికి కేంద్ర ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అడుగులకు మడుగులొత్తుతున్నారని, యుద్ధోన్మాదిగా వ్యవహరిస్తున్న ట్రంప్తో ప్రపంచానికి ఇబ్బందికర పరిస్థితులు దాపురించాయన్నారు. అటువంటి ట్రంపు మోడీ ఏజెంట్గా మారాడని హేమంతరావు విమర్శించారు. మోడీ పాలనలో కార్పొరేట్లు తప్ప సామాన్యులెవరు సుఖంగా లేరని పదేళ్లలో నిత్యావసర వస్తువుల ధరలు 114 శాతం





పెరిగాయని తలసరి ఆదాయం తగ్గి ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడుతు న్నారన్నారు. రోమ్ నగరం తగలబడుతుంటే నిరో చక్రవర్తి పిడేల్ వాయించినట్లు దేశ ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే మోడీ విదేశీ పర్యటనలలో మునిగి తేలుతున్నాడని హేమంతరావు తెలిపారు. మతోన్మాద బిజెపితో దేశ భవిష్య త్తుకు ప్రమాదమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి 18 మాసాలు గడిచిన ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. రుణమాఫీని పూర్తి స్థాయిలో అమలు చేయలేదని, హామీల అమలుకు వెంటనే పూనుకోవాలని హేమం తరావు డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం బిసి రిజర్వేషన్కు సిపిఐ కట్టుబడి ఉందన్నారు. బిజెపి అధికారం కోసం కలలు కంటుందని. చైతన్యవంతమైన తెలంగాణలో బిజెపి కల నెరవేరదన్నారు. పట్టణీకరణ పెరుగు తుందని పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని కోరారు. కమ్యూనిస్టుల కారణంగానే ఖమ్మంకు ప్రశాంత నగరంగా పేరు వచ్చిందని హేమంతరావు తెలిపారు.

## సంక్లిష్ట స్థితిలో దేశ రాజకీయాలు : పువ్వాడ

సంక్లిష్ట స్థితిలో దేశ రాజకీయాలు ఉన్నాయని ఈ స్థితిలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు తెలిపారు. దేశ సంపద కొందరి చేతుల్లో పోగుపడు తుందని ఇది అత్యంత ప్రమాదకరమన్నారు.మహాసభలో ప్రారంభ ఉపన్యాసం చేసిన పువ్వాడ మాట్లాడుతూ కమ్యూనిస్టులు బలపడితే సమాజానికి శ్రేయస్కాం˘మన్నారు. బలపడేందుకు మహాసభల్లో కార్యాచరణ రూపొందించుకోవాలని పువ్వాడ సూచించారు. యువతరానికి ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఖమ్మం నగర కార్యదర్శి ఎస్కె జానిమియా ఆహుతులను వేదిక పైకి ఆహ్వానించారు. ఈ మహాసభలో జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, బిజి క్లైమెంట్, మహ్మద్ సలాం, మిడికంటి వెంకటరెడ్డి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, ఏరియా కార్యదర్శులు యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, ఏనుగు గాంధీ, ప్రజా సంఘాల బాధ్యులు గాదె లక్ష్మినారాయణ, తాటి నిర్మల, నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, మోహన్రావు, జాకీర్ తదితరులు పాల్గొనగా మహాసభకు వరదా నర్సింహారావు, కె. సతీష్రెడ్డి, నామ విజయ్కుమార్, ఆముదాల వెంకన్న అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు.

## భారీ ప్రదర్శన

సిపిఐ నగర మహాసభలను పురస్కరించుకుని ఆదివారం అంబేడ్కర్ సెంటర్ నుంచి ముస్తఫానగర్ సెంటర్, సెయింట్ మేరీస్ హైస్కూల్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. కోలాట, డప్పు దళాల ప్రదర్శన ముందు భాగంలో నడువగా వందలాది మంది. సిపిఐ కార్యకర్తలు ప్రదర్శనలో పాల్గొన్నారు. సిపిఐ ప్రదర్శనతో బోనకల్ రోడ్డు అరుణ పతాక రెప రెపలతో కొత్త శోభను సంతరించుకుంది. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పేదల భూములపై బినామీ దండయాత్ర!

**అసైన్డ్ భూములు అంటే పేదల ఆశ, గిరిజనుల గౌరవం, సామాజిక న్యాయానికి ప్రతీక. కానీ, ఇవే భూములు నేడు అధికారిక మాఫియాల గుంపులకు కూటాలుగా మారుతున్నాయి. ఖమ్మం నగరానికి కోత వేట దూరంలో ఉన్న పువ్వాడ ఉదయనగర్‌లో వెలుగు చూస్తున్న భూకుంభకోణం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అసైన్డ్ భూముల దుర్వినియోగానికి నిదర్శనం. రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు కుమ్మక్కై గిరిజనుల మీద మాయచేసి, నకిలీ ఇంటి బిల్లులు చూపించి, గిఫ్ట్ డీడ్‌లతో బినామీల పేర్లకు భూములను బదిలీ చేసి, కోట్ల రూపాయలు వెనుకేసుకున్నారు. తాజాగా ఈ వ్యవహారంపై మహా దినపత్రిక ప్రచురించిన కథనానికి కలెక్టర్ స్పందించిన నేపథ్యంలో ఈ వ్యవహారం మరో మలుపు తిరిగింది. ఇప్పుడు పేదల న్యాయం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఈ బినామీ దౌర్జన్యాన్ని బహిర్గతం చేయాల్సిన సమయం ఆసన్నమైంది.**

**ఖమ్మం, మహా**



## పేదల కోసం ప్రభుత్వం ఇచ్చిన భూములు... బినామీలకు బహుమతి అయ్యాయా?

పువ్వాడ ఉదయనగర్ ప్రాంతంలో ప్రభుత్వపరంగా గిరిజనులకు, బడుగు బలహీనవర్గాలకు అసైన్డ్ చేసిన భూములు నేడు వారి వద్ద లేవు. వారిని మభ్యపెట్టి, వారి జీవిత అవసరాలను హామీగా చూపించి, అక్రమంగా భూములను స్వాహా చేశారు. రెవెన్యూ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కలిసి ఈ కుట్ర తంతును నడిపారు. అసైన్డ్ భూములు అమ్మకాలు చేయరాదన్న స్పష్టమైన ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కారు. దీనిలో భాగంగా కొన్ని భూములను బినామీ పేర్లకు మార్చి, కొన్ని చోట్ల ప్లాట్లుగా ముక్కలు చేసి, మార్కెట్ విలువ కంటే అధిక ధరలకు విక్రయించి కోట్ల రూపాయలు వసూలు చేశారు.

## గిరిజనులపై మాయమాటలు - నకిలీ ఇంటి బిల్లులతో ఆక్రమణ

గిరిజనులుగా గుర్తించబడిన అమాయకులపై మాయమాటలు చెప్పి, వారికి "ఇంటికట్టిస్తాం, పథకం మంజూరు అవుతుంది" అంటూ నకిలీ ఇంటి బిల్లులు తయారుచేశారు. ఈ బిల్లులు ఆధారంగా స్థలంపై ఆధిపత్యాన్ని చెలాయించి, తరువాత నామమాత్రపు గిఫ్ట్ డీడ్‌లతో బినామీ పేర్లకు భూములు బదిలీ అయ్యాయి. ఈ పథకాన్ని గ్రామ స్థాయిలో అమలు చేసినవారు గ్రామ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, స్థల లేఅవుట్ వారులు, మధ్యవర్తులు. ఇది కేవలం ఒక్కో వ్యక్తి కాదు %–% అధికార %–% రాజకీయ %–% మధ్యవర్తి మాఫియాల కలయికగా నడిచిన వ్యవస్థ.

## వాస్తవాలు చెబుతున్న ఉదాహరణలు - లబ్ధిదారులకు మిగిలినదేంటి?

ఈ వ్యవహారంలో పలు ఖాతాలు, సర్వే నెంబర్లు కీలక ఆధారాలుగా మారాయి. రఘునాధపాలెం మండలంలోని కోయచిలక రెవెన్యూ పరిధిలోని ఈ భూములు మళ్లీ ఎవరి చేతుల్లోకి వెళ్లాయో, అసలైన లబ్ధిదారుల వద్ద ఉన్నాయా లేదా అన్నదాని పట్ల స్పష్టత లేని పరిస్థితి నెలకొంది:

1. ఖాతా నెం: 1050, సర్వే: 192/23/2, విస్తీర్ణం: 1.30 కుంటలు %–% లబ్ధిదారు: టి. వేలాద్రి
2. ఖాతా నెం: 1051, సర్వే: 192/23/3, విస్తీర్ణం: 1.30 కుంటలు %–% లబ్ధిదారు: టి. నరసింహారావు
3. ఖాతా నెం: 60015, సర్వే: 192/8/3/1, 0.20 కుంటలు %–% బాణోత్ పిక్లీ
4. ఖాతా నెం: 60016, సర్వే: 192/8/3/2, 0.20 కుంటలు %–% బాణోత్ వెంకన్న
5. ఖాతా నెం: 60017, సర్వే: 192/8/3/3, 0.20 కుంటలు %–% బాణోత్ భద్రు

ఈ భూములు ఇప్పుడు ఎవరి అధీనంలో ఉన్నాయనే విషయమై రెవెన్యూ అధికారులు స్పష్టత ఇవ్వలేదు. సమాచార హక్కు చట్టం కింద అడిగినా సరైన నివేదికలు బయటకు రావడం లేదు.

## కూసుమంచి రిజిస్ట్రార్‌కు కీలక పాత్ర - గిఫ్ట్ డీడ్‌లతో వ్యూహాత్మక బినామీకరణ.

ఈ భూకుంభకోణంలో కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి కీలక పాత్ర ఉంది. ఇతని ఆధ్వర్యంలో ఇతరుల పేర్లకు %–% బినామీల పేర్లకు గిఫ్ట్ రిజిస్ట్రేషన్లు జరిపిన ఆధారాలున్నాయి. అధికారబలం వినియోగించి, విధిగా తిరస్కరించాల్సిన డాక్యుమెంట్లను ఆమోదించి, నిబంధనలకు విరుద్ధంగా మౌనసమ్మతి తెలిపిన వైనం బాధ్యతారాహిత్యాన్ని స్పష్టం చేస్తుంది. ఈ వ్యక్తిపై ఇప్పటికే ఎస్సీ / ఎస్టీ అట్రాసిటీ కేసు నడుస్తుండటం ఈ వ్యవహారం ఎంత దారుణంగా సాగిందో తెలియజేస్తుంది.

# అక్రమాలను సక్రమాలుగా చేసుకునేందుకు పాట్లు

## పువ్వాడ ఉదయ్ నగర్ భూ భాగోతం

- సీఈఓ విచారణకు ముందడుగు ఎప్పుడు
- మహా పత్రిక కథనాలపై గ్రామాల్లో విస్తృత చర్చ



**ఖమ్మం, మహా:** పట్టాల్లేని పేదలకు ప్రభుత్వం కేటాయించిన భూములు పువ్వాడ ఉదయనగర్‌లో ఇప్పుడొక రాజకీయ-అధికార మాఫియాకు లాభం తీసుకొచ్చే హక్కుల్లేని సంపదగా మారాయి. అసైన్డ్ భూములను వారికి అర్హతలేని వ్యక్తుల పేర్లకు మార్చి, కొన్ని చోట్ల గిఫ్ట్ డీడ్‌లు, మరికొన్ని చోట్ల నకిలీ ఇంటి బిల్లులతో బినామీల పేరిట స్వాధీనం చేసుకోవడం వంటివి సామాన్యంగా మారాయి. బాధితులు నోరు మెదపకుండానే, వారి ఆస్తులను అమ్ముకుని కోట్ల రూపాయలు లబ్ధి పొందిన చట్టపరమైన దొంగల కబంధ హస్తాలు గ్రామంలో రెవెన్యూ వర్గాల నుంచి ప్రజాప్రతినిధుల వరకూ విస్తరించాయి. ఈ వ్యవహారాన్ని సహించలేక, గ్రామస్థులు చివరకు తమ హక్కులను రక్షించుకోవాలనే ఉద్దేశంతో జిల్లాధికారుల వద్దకు పోరుబాట పట్టారు. పలు భూముల వివరాలతో పాటు, అసలైన లబ్ధిదారుల భూములు ఎలా మాయమయ్యాయన్న విషయాలను వివరంగా ఫిర్యాదు చేశారు. వారి ఆవేదనలతో కలెక్టర్ అనుదీప్ దూరిసెట్టి స్పందించి, జిల్లా పరిషత్ సీఈఓకి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని ఆదేశించారు. కానీ ఆ ఆదేశాల తర్వాత చర్యలు ఎంతవరకూ జరిగాయన్న ప్రశ్న ఇంకా గాలిలోనే ఉంది. ఈ లోపలే రంగంలోకి దిగిన అసలు పాత్రధారులు ౦ మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయిలో ఉన్న అధికారులు ౦ తమ చేసినదంతా సక్రమమేనంటూ వేరొక నాటకాన్ని ఆరంభించారు. వారి చేష్టలకు అండగా ఉండటానికి జిల్లా స్థాయిలోని కాంగ్రెస్ పెద్దలను ఆశ్రయించారు. తమ భద్రత కోసమే కాకుండా, గతంలో జరిగిన భూ అక్రమాలపై వెలుగు పడ కుండా ఉండేందుకే వారు ప్రయత్నిస్తున్న తంతు ఇది. గ్రామ పెద్దలు, అనుచరులతో కలిసి కొందరు బాధితులపైనా ఒత్తిడులు పెడుతుండడం గమనార్హం. ఈ వ్యవహారం మీద రెండు రోజుల క్రితం మహా దినపత్రిక ప్రచురించిన ప్రత్యేక కథనం పై చర్చలు జరుగుతున్నాయి. గ్రామంలో ప్రతి మూలన "వారి భూములు ఎవరు దోచుకున్నారు?" అనే ప్రశ్నలే మారుమోగుతున్నాయి. ఈ కథనం వెలువడిన తర్వాత విచారణ పునరుజ్జీవించాల్సిందిగా అనిపించినా, వాస్తవానికి అధికార చర్యలు నత్తనడకకే పరిమితమవుతున్నాయి. బదిలీలతో మాత్రమే వ్యవహారాన్ని తగ్గించాలన్న ప్రయత్నం సత్యాన్ని ఆపలేనిదన్న విషయాన్ని నిరూపిస్తోంది. ఇప్పటికైనా అధికారులు సీరియస్‌గా స్పందించి, అసైన్డ్ భూముల రికార్డులపై పూర్తి స్థాయి పరిశీలన జరిపి, బినామీల పేరిట ఉన్న రిజిస్ట్రేషన్లను రద్దు చేసి, అసలైన లబ్ధిదారులకు తిరిగి అప్పగించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. లేకపోతే... పువ్వాడ ఉదయనగర్ వంటి గ్రామాల్లో న్యాయం మరింత దూరంగా పారిపోతుంది. ప్రజల నమ్మకానికి చావుకొట్టిన ఈ వ్యవహారం అధికార వ్యవస్థకు పెద్ద పరీక్షగా నిలుస్తోంది.

## మండలంలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలంలో పర్యటించి పలు కుటుంబాలకు పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సులానగర్ మాజీ వైస్ ఎంపీపీ,ఎంపీటీసీ ఉండేటి ప్రసాద్ అనంతరం సులానగర్ మాజీ సర్పంచ్ అజ్మీరా బుజ్జి - శివ కుమారుడు అజ్మీరా అశోక్ ఇటీవల కాలం రోడ్డు ప్రమాదంలో స్వర్గస్తులైనందున వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసిన మంత్రి వెంట ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఉన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ - ఉమా మండల అధ్యక్షులు దేవనాయక్, ఈది గణేష్,పోశాలు,మధురెడ్డి, బోడ మంగీలాల్,ముచ్చా సుధాకర్,భద్రు నాయక్,చెన్నయ్య,లక్కినేని శ్యామ్, బొడ్డు అశోక్ గురవయ్య, కుమార్,మాజీ ఎంపీటీసీ శంకర్,ఊళ్ళోజి ఉదయ్,సర్దార్,నరసయ్య, బానోత్ రవి,మూడ్ సంజయ్, సరిరాం,అఫ్రోజ్,హనుమంతు,ఊకె నరేందర్, సత్యం, లకావత్ శ్రీను,కోటి,విజయ్, జానకిరాములు,శివాజీ,సుధీప్ తదితరులు పాల్గొన్నారు.

## జనతా చిల్డ్రెన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు





**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలంలో టేకులపల్లి ప్రైమరీ స్కూల్ లో హెల్త్ క్యాంప్ జనని హాస్పిటల్ డాక్టర్ దేవేందర్ , సునీత ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు హెల్త్ చెకప్ చిన్నపిల్లలకు ఉచిత వైద్య సేవలు అందించారు, ఈ ఉచిత వైద్య శిబిరంలో 50 మంది పైగాచిన్న పిల్లలకు చెకప్ లు నిర్వహించి మందులు అందజేయడం జరిగింది. జనతా చిల్డ్రన్స్ హాస్పటల్ నందు ఉచిత ఆరోగ్యశ్రీ సౌకర్యం కలదు. అప్పుడే పుట్టిన పిల్లల దగ్గర నుండి 18 సంవత్సరాల పిల్లల వరకు వైద్యం అందించబడుతుంది. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలనీ డాక్టర్ దేవేందర్, సునీత తెలిపారు.

## తొలి ఏకాదశి రోజు రామాలాయానికి పోటెత్తిన భక్తజనం



**మహా భద్రాచలం:** ఆదివారం తొలి ఏకాదశి సందర్బంగా భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దర్శనం కొరకు భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరారు. ఉదయమే పవిత్ర గౌతమీ నదిలో స్నానం ఆచరించి తమ ఇష్ట దైవం శ్రీరాముని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు గంటకు పైగా క్యూ లైన్లలో వేచివున్నారు. భక్తులకు శీఘ్ర దర్శనం కలిగేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.

# నేడు భద్రాద్రి రానున్న మంత్రులు

**మహా భద్రాచలం:** రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరావు,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క సోమవారం భద్రాచలం రానున్నారు. ఉదయం 7 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి 11.30 కు భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని వాజీడు మండలంలో మొక్కజొన్న రైతులకు చెక్కులు పంపిణీ చేయనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు భద్రాచలం చేరుకొని డివైడర్స్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నారు.

# భద్రాద్రి ఆర్‌టిసి డిపో నుండి పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

**మహా భద్రాచలం:** భద్రాచలం ఆర్ టి సి డిపో ఆధ్వర్యంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు పెద్ద ఎత్తున వినియోగిం చుకోవడంతో, అధికారులు ప్రత్యేక బస్సులపై దృష్టి పెట్టారు. 24 గంటలలో మూడు ప్రముఖ పుణ్యక్షేత్రాలు దర్శించేలా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ నెల 12 వ తేది శుక్రవారం రాత్రి 9 గంటలకు భద్రాచలం నుండి సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరి యాదగిరిగుట్ట, స్వర్ణగిరి, కొలనుపాకం దేవాలయాల దర్శనం చేయించి తిరిగి శనివారం రాత్రి 9 గంటలకు భద్రాచలం చేరుకునే విధంగా ప్రత్యేక బస్సు ఏర్పాటు చేశారు. ఈ బస్సు టికెట్ ధర పెద్దలకు రు. 1250, పిల్లలకు రు. 750.అలాగే అదే రోజు రాత్రి మరో బస్సు రాత్రి 9 గంటలకు బయలుదేరి అన్నవరం,వాడపల్లి, ద్వారకాతిరుమల, మద్ది ఆంజనేయస్వామి దేవాలయాల దర్శనం చేయించుకుని శనివారం రాత్రి 9 గంటలకు భద్రాచలం చేరుకొనుంది. బస్సు టికెట్ ధర పెద్దలకు రు.1400, పిల్లలకురు. 750 గా నిర్ణయుంచారు. అలాగే 30 మంది ఓ గ్రూపుగా ఉండి వారు కోరుకున్న యాత్ర స్థలమునకు గాని విహార స్థలమునకు గాని ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని, భద్రాచల పరిసర ప్రాంత భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా భద్రాచలం డిపో మేనేజర్ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరములకు 9390612253.. 9063414561.. 9959225987.. ఈ నంబర్లకు సంప్రదించాలని కోరారు.

# గురుకులంను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**కారేపల్లి, మహా:** కారేపల్లి ఎస్ఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న మైనార్టీ గురుకులంను ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి ఆదివారం తనిఖీ చేశారు. గురుకులంలో కిచెన్ షెడ్డులో భోజనం ఏ విధంగా వండుతున్నారు పరిశీలించారు. విద్యార్థులు తయారుచేసిన సైన్స్ పరికరాలను పరిశీలించిన ఆయన అవి ఏ విధంగా ఉపయోగపడతాయి, పరికరాలను ఎలా తయారు చేశారనే అంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ పాటించి విద్యార్థినిలకు ఇబ్బందులు లేకుండా చూడాలని వార్డెన్ కు సూచించారు. ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా చదివి, పాఠశాల, కన్న తల్లిదండ్రులు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థినులను కోరారు. ఈ కార్యక్రమంలో గరుకుల వార్డెన్ చైతన్య పాల్గొన్నారు.

# ముగిసిన మొహరం వేడుకలు



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం లో మొహరం ఆదివారం ఘనంగా ముగిశాయి మండలంలోని బోడు తాగురా తండా టేకులపల్లి పాటు పరిసర ప్రాంతాల్లో పీర్ల పండుగ భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు కులమతాలకు అతీతంగా వేడుకలు జరిపారు మొహరం నెల ప్రారంభంలోని టీవీలను అశోక్ ఖానా కూర్చోబెట్టి పది రోజులు పాటు అగ్నిగుండం ఏర్పాటు చేసి తెలంగాణ యాసలో పాటలు పాడారు పదో రోజు పీరీలను ఆయా గ్రామాల్లో డప్పుసప్పులతో ఘనంగా చెరువులలో నీటి బావులలో కుంటలలో వెళ్లి శాంతింప చేశారు గ్రామాల్లో వివిధ వేషధారణలు వేసి ప్రజల వేడుకల్లో పాల్గొన్న భక్తులు భారీ ఎత్తున హాజరై పిరియలను కుడుకలు దట్టీలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు గత పది రోజులుగా గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది ఆదివారం మొహరం వేడుకలు ముగిశాయి.

# ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడుగా గుండ్ల ప్రవీణ్ మాదిగ





**చింతకాని, జూలై6(మహా):** చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సమావేశం జొన్నలగడ్డ పుల్లారావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గుండ్ల ప్రవీణ్ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీలో 15 మందికి చోటు కల్పించడం జరిగింది.. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నాపై నమ్మకం అధ్యక్ష బాధ్యతలు ఇచ్చినందుకు కృష్ణ మాదిగ ఏ పిలుపునిచ్చి ఉద్యమం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీందర్, మండల అధ్యక్షులు చిర్రా ఉపేందర్, హరికృష్ణ ,దిలీప్ అరుణ్ ప్రకాష్, రాజు, మురళి, వేణు, శ్రీను, తిరుపతి రావు, ప్రసన , కిశోర్,మహేష్ ,నాగరాజు , వెంకటేశ్వర్లు, సంగీతరావు,నాగరాజు, ప్రభుదాస్, యాకోబు అప్పారావు, తదితర్లు పాల్గొన్నారు.

# పుచ్చకాయల వీరభద్రంను పరామర్శించిన మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య



**కామేపల్లి, జూలై 6 మహా:** మండల పరిధిలోని తాళ్ల గూడెం గ్రామానికి చెందిన టిపిసిసి మెంబర్, కామేపల్లి సొసైటీ అధ్యక్షులు, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం యాదవ్, పుచ్చకాయల వీరనారాయణ యాదవ్ ల మాతృమూర్తి అచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్లు మేకల మల్లిబాబు యాదవ్, బొర్రా రాజశేఖర్ అచ్చమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రత్యక్ష దైవమైన జన్మనిచ్చిన తల్లి మరణం ప్రతి బిడ్డకు ఆశనిపాతం లాంటిదని, అమ్మ మనకు పంచిన ప్రేమను గుర్తు చేసుకుంటూ జీవితంలో సాగిపోవాల్సిందిగా పొంగులేటి సూచించారు. తదనంతరం కొత్త లింగాల సెంటర్ లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈట్టా శ్రీను శాలువా కప్పి బొకే ఇచ్చి సత్కరించి తన అభిమానాన్ని చాటుకున్నాడు. పొంగులేటి రాకడ తెలిసిన అభిమానులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గింజల నర్సిరెడ్డి,మద్దిన్ని నరసింహారావు,నల్లమోతు లక్ష్మయ్య,రవి,పుచ్చకాయలు అప్పారావు, మల్లికార్జునరావు హనుమంతరావు జగన్నాథ రెడ్డి, గోపిరెడ్డి, రాయల లక్ష్మయ్య, టిడిపి మండల అధ్యక్షులు పుచ్చకాయల సత్యనారాయణ,సత్తి బొడ్డు లక్ష్మీనారాయణ, భూక్య నాగేంద్రబాబు, గుగులోత్ రవి, జర్పుల లక్ష్మణ్, చింటూ, రామకృష్ణ, సుమన్, మోహన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# లోక్యతండాలో వీరన్న స్వామి దేవాలయం వార్షికోత్సవ వేడుకలు

**కూసుమంచి, జులై 6, మహా:** కూసుమంచి మండలం లోక్యతండ గ్రామంలో వెలిసియున్న వీరన్న స్వామి దేవాలయంలో ఆదివారం ఏకాదశి పర్వదినం సందర్భంగా వార్షికోత్సవం వేడుకలను బంజారులు ఘనంగా జరుపుకున్నారు. తండాకు చెందిన గిరిజనులు బోనాలతో లోక్యతండా నుంచి ర్యాలీగా ఆలయం వద్దకు చేరుకొని వీరన్న స్వామికి బోనాలు చెల్లించుకున్నారు. ఆటపాటలతో, బంజారా నృత్యాలతో సందడి చేశారు. దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు తేజావత్ శ్రీను, మాజీ జడ్పీటీసీ వడ్తియా రాంచంద్రు నాయక్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్తియా సెట్రామ్ నాయక్ దంపతులు పాల్గొనగా, అర్చకులు చిలకమ్మరి స్వామినాథ్ ప్రత్యేక అభిషేకాలు చేసి, పూజలు చేశారు. ఈ సందర్భంగా బాధ్యులు మాట్లాడుతూ ఈ ఏడాది బాగా వర్షాలు కురవాలని, పాడి పంటలు బాగా పండాలని, ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ వీరన్న స్వామికి పూజలు చేస్తున్నామని తెలిపారు.

# ఉదారవాద రాజకీయాల అభివృద్ధి

**కూసుమంచి, జులై 6, మహా:** ప్రపంచ వ్యాప్తం ఉధరవాద రాజకీయాలు అభివృద్ధి చెందితే శాస్త్రీయతను, లౌకిక తత్వాన్ని సోషలిస్టు భావాలను నష్టపరిచే వే అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో (పద్మా రెడ్డి భవన్) లో రెండు రోజుల రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. భాగంగా మొదటి రోజు నున్న నాగేశ్వర రావు మాట్లాడుతూ.... ప్రపంచవ్యాప్తంగా మితవాద ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయని ఇవి మానవాళికి నష్టం జరిగే విధంగా ఉన్నాయని ప్రస్తుత మానవాళికి ప్రస్తుతం మానవాళికి ఏది అవసరము అది కాకుండా గత చరిత్ర ఆధారంగా అధికారాలు నిర్వహించాలని చూస్తున్నాయని దానికి ఉదాహరణగా బిజెపి భారతదేశంలో పాత పద్ధతులు పాత సాంప్రదాయాన్ని ముందుకు తీసుకురాటానికి ప్రయత్నం చేస్తున్న ఆవేళలో భారత రాజ్యాంగంలో ఉన్నటువంటి లౌకిక తత్వాన్ని సోషలిజం పదాన్ని తొలగించాలని పట్టు పట్టడం అందుకు ఉదాహరణ అని, ఇటువంటి ఉదారవాద రాజకీయ పార్టీలకు ఆలోచనలకు వ్యతిరేకంగా సిపిఎం కార్యకర్తలుగా, మార్క్సిస్ట్ అభిమానులుగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అమెరికా




లాంటి దేశాలు ఈ సాంప్రదాయ ప్రభుత్వాలు కావాలని కోరుకుంటున్నయి. ఇజ్రాయిల్ కానీ, భారత కానీ, ఉక్రెయిన్ కానీ, సపోర్ట్ చేయడం వెనక తన వ్యాపారాన్ని కొనసాగిస్తూ ఆ దేశాలలో సాంప్రదాయం పేరుతోటి మతాన్ని రెచ్చగొట్టే విధంగా యుద్ధానికి సహకరిస్తుందని తనకి నష్టం వచ్చేసరికి పలుకుతుందని ఈ లోపు ఆయుధాలను అమ్ముకుంటూ సమూ చేసుకుంటున్నాను తన దేశంలో ఆర్థికంగా నష్టం జరుగుతున్నప్పుడు తన దేశంలో కూడా అమెరికా తర్వాతనే వేరే దేశం అని చెప్పే అమెరికా వివిధ దేశాలలో తన వ్యాపారం కొనసాగించడం కోసం తన దేశం ఎగుమతి చేస్తున్న వస్తువులపై తక్కువ పనులు చెల్లించే వరకు ఒత్తిడి చేస్తుందని అమెరికా



దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై తక్కువ పనులు విధిస్తుందని దేశాల దీనికి భారతదేశం పూర్తిగా సహకరిస్తుందని, దీనిని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ దేశంలో మార్క్సిస్ట్ పార్టీ పని విధానం అమలు మూలంగానే ఈ దేశాలు పీడిత తాడిత ప్రజలకు విముక్తి చెందుతారని మార్క్సిస్టు వెలుగులోనే ఈ దేశంలో ఉన్న పెట్టుబడిదారులు మతోన్మాదులు ఎదుర్కోవటానికి సాధ్యమవుతుందని ని కాబట్టి కార్యకర్తలు అందరూ మార్చిస పార్టీ ఆలోచన విధానాన్ని పని విధానాన్ని అత్యంత ఉక్కు క్రమశిక్షణతో అమలు చేయాలని చెప్పేసి దాన్ని గ్రామస్థాయి నుంచి మొదలుపెట్టాలని అలా గ్రామస్థాయి నుంచి వచ్చింది బలమైనటువంటి రాజకీయ శక్తిగా



ఎదుగుతుందని అలా కార్యకర్తలందరూ గట్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ రాజకియ శిక్షణ తరగతులను సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు శీలం గురుమూర్తి పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు, మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, ఎడవల్లి రమణారెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు గన్య నాయక్, తాళ్లూరు వెంకటేశ్వరరావు, కర్ణ బాబు, గంగాధర్, రాధాకృష్ణ, చిట్టూరి వెంకటేశ్వర్లు, ఉపేందర్,హాళవత్ నరసింహ, ఎస్ కే బాబు, పడిశాల.శేషయ్య , గోపి వెంకన్న, జవ్వాజి శ్రీను, మండల పార్టీ కార్యదర్శులు, ఐద్వా సభ్యులు,సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# స్నేహానికి ప్రతీక సోఫియా బేగం

**కూసుమంచి, జులై 6, మహా:** గత నెల 25 వ తేదీన అనారోగ్యకారణంగా అసువులు బాసిన తమ తోటి విద్యార్థిని తమతో పాటు 37 ఏండ్ల క్రితం పదవ తరగతి వరకు చదివి తమతో ఎంతో ఆత్మీయంగా ఉంటూ గత ఫిబ్రవరి లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేయడానికి ఎంతో కృషి చేసి సమ్మేళ నం విజయవంతం చేసిన సోఫి యా బేగం తమ మధ్య లేకపో వడం బాధాక రమని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు కూడా ధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో సోఫియా బేగం కుటుంబ సభ్యులు సహా విద్యార్థులు నకిరేకల్ భా.రా.స నాయకుడు నలగాటి ప్రసన్న రాజు , హైదరాబాద్ సుల్తాన్ బజార్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస చారి ,కొండా నర్సయ్య, సాజీద్ పాషా, రామకృష్ణ, బారి శ్రీను, కృష్ణమూర్తి, ముస్తఫా, శైలజ, పద్మ, ఉష, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొని సోఫియాబేగం తో తమ స్మృతులను పంచుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు

## బోనకల్‌లో సమ్మె నోటీసుల పంపిణీ

**బోనకల్, మహా:** దేశవ్యాప్తంగా జూలై 9న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెకు మద్దతుగా బోనకల్ మండలంలోని వ్యాపార సంస్థలకు సమ్మె నోటీసులు అందజేశారు. వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆ రోజు అన్ని వ్యాపార సంస్థలు మూసివేసి, వాటిలో పనిచేసే కార్మికులు సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నేతలు కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు, బోయినపల్లి వీరబాబు, తెల్లాకుల శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, గుగులోతు నరేష్, ఉప్పర శ్రీను, బూర్గుల అప్పచారి, గద్దె రామారావు, ఎస్.కె. షీలార్, ఎస్.కె. బుజ్జి మేస్త్రి, కొమ్మినేని సీతారాములు, బత్తినేని రాంబాబు తదితరులు పాల్గొన్నారు. సమ్మె విజయవంతం కావాలంటే వ్యాపారులు, కార్మికులు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.



## ఘనంగా మొహర్రం వేడుకలు

**కామేపల్లి, జూలై 6 మహా:** మండలం పరిధిలోని గ్రామాల్లో ఆదివారం మొహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి. అనేక సంవత్సరాల నుండి పీరీల పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో 11 రోజులు ఒక్కపొద్దుతో 5,7,9,11 వా రోజులు రోజంతా ఉపవాసం ఉంటారు రాత్రి పగలు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. గ్రామమంతా తమ ఇళ్లను అలంకరించుకొని బంధుమిత్రులను ఆహ్వానించి పిండి వంటలు ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం చివరి రోజు కావడంతో గ్రామంలోని ప్రతి ఇంటికి పీరీలు దర్శించడం భక్తులు మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. అనంతరం పీరీలన్నీ గ్రామ ప్రధాన కూడలికి కరబలతో సమాప్తం అవుతాయి. ఈ కార్యక్రమంలో అజ్మీర చంద్రు నాయక్ ఆ జ్మీర సుక్కు నాయక్, అజ్మీర రవి నాయక్ భాస్కర, అజ్మీర మంగీ లాల్, అజ్మీరా ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

